కర్నూలు | నంద్యాల
వార్త
8 సెప్టెంబర్ , 2023 శుక్రవారం పేజీలు 4

# ఓటింగ్ యంత్రాల తరలింపులు - జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు కలెక్టరేట్,సెప్టెంబర్7, ప్రభాతవార్త:** ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఓటింగ్ యంత్రాల పరిశీలన నిమిత్తం ఆయా కంపెనీలకు తరలించడం జరుగుతుందని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తెలిపారు.గురువారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలోని వీవీఎం గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇన్‌చార్జ్ కలెక్టర్ పరిశీలించారు.అనంతరం జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లోని వీవీఎం గోడౌన్లను పరిశీలించడం జరిగిందని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని గోడౌన్‌లో ఉన్న వీవీఎం యూనిట్లను 2018 సంవత్సరం కంటే ముందు సరఫరా చేయబడిన వీవీఎం యూనిట్లు బెల్ కంపెనీవి పరిశీలన నిమిత్తం 2598 బాక్స్‌లలోని 25,975ఓటింగ్ యంత్రాలను హైదరాబాద్ మరియు ఘజియాబాద్‌లో గల బెల్ కంపెనీకి తరలించడం జరుగుతుందని వీవీఎంలను స్కానింగ్ చేయడం జరుగుతుందని,స్కానింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించామని ఇన్‌చార్జ్ కలెక్టర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ



మండల తహసీల్దార్ వెంకటేష్ నాయక్,చిప్పగిరి మండల తహసీల్దార్ లక్ష్మినారాయణ,ఎన్నికల సూపరింటెండెంట్ మురళీ,వైఎస్సార్‌సీపీ,టీడీపీ,బీజేపీ పార్టీల ప్రతినిధులు,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు నంద్యాల్లో..
## మాజీ ముఖ్యమంత్రి బహిరంగ సభ

**- విభేదాలు లేకుండా ఏకమైన వేళ...**

**నంద్యాల, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** నేడు నంద్యాలకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్న సందర్భంగా నంద్యాల్లోని టిడిపి నాయకులంతా ఏకమై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. శుక్రవారం వస్తున్న నారా చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికేందుకు టిడిపి శ్రేణులు సిద్ధమయ్యారు. బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నంద్యాల్లో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు రాజ్ థియేటర్ సర్కిల్ నందు బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు ఎన్‌ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల నియోజకవర్గ టిడిపి పరిశీలకులు పోతురాజు రవికుమార్, జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు ముస్తాక్ మౌలాన అహమ్మద్, టిడిపి నాయకులు ఎవి సుబ్బారెడ్డి, మాజీ లీగల్‌సెల్ అధ్యక్షులు, టిడిపి యువ నాయకుడు తాతిరెడ్డి తులసిరెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి రామచంద్రరావులు కలిసి ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ సభ స్థలాన్నిపరిశీలించడం జరిగిందని రాబోయే రోజుల్లో టిడిపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. రేపు జరగబోయే బహిరంగ సభకు నంద్యాల నియోజకవర్గంలోని ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని వారు కోరారు. బహిరంగ సభలో పాల్గొనే ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



**టమోట లేని వంటలు పూర్తి కావన్నది జగమెరిగిన సత్యం. ఒక్కసారి టమోట ధరలు ఆకాశానికి చేరితే మరోసారి పాతాళానికి చేరుతున్నాయి. నిలకడ లేని టమోట ధరల వల్ల నష్టపోతున్న అన్నదాతల మీపు విమానం (టమోట) మోగిస్తోంది. గత నెలరోజుల క్రితం కిలో రెండువందల రూపాయలు పలికిన టమోట ధరలు నేడు కిలో 40పైసలకు దిగజారడంతో రైతులు నష్టాల ఊబిలో కూరుకుని పోతున్నారు. నాడు సిరులు కురిపించిన టమోట నేడు కన్నీరు కురిపిస్తున్నది. 30 కిలోలు ఉన్న టమోట బాక్స్ కేవలం రూ80ల నుండి వందలోపు ధర పలకడం వల్ల రైతులు మార్కెట్‌కు తీసుకుని వచ్చిన టమోట పండ్లను రోడ్డున పడేసి వెళ్ళిపోతున్నారు.**

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్యాపిలి మార్కెట్‌లో గురువారం కిలో టమోట 40 పైసల ధర పలకడం వల్ల రైతులు వ్యాపారులకు అమ్మలేక చేసేదేమి లేక దిక్కులు చూస్తున్నారు. 30 కిలోలు ఉన్న టమోట పండ్ల బాక్స్ ధర వంద రూపాయల లోపు పలకడం వల్ల రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. పైసలు లేని సమయంలో కూడ టమోట ధరలకు పైసలకు పరిమితంగా కావడం దారుణం. ఇరవై రోజుల క్రితం టమోట ధరలు ఆకాశానికి చేరి సిరులు కురిపించి రైతులను మురిపించిన టమోట నేడు రైతుల కంట కన్నీరును మిగిల్చింది...

- దారుణంగా పడిపోయిన టమోట ధరలు
- కిలో 40పైసలు పలికిన టమోట
- రోడ్డున పారేసిన టమోట రైతులు

**ప్యాపిలి ప్రభాతవార్త :** • వివరాలు 2లో




## అప్పుల మంత్రికి..
## ఓటమి తప్పదు

: డోన్‌లో సుబ్బారెడ్డిని గెలిపించాలి
: పిట్టకథల బుగ్గనను ప్రజలు నమ్మరు
: రాష్ట్రంలో సైకో పాలన నడుస్తోంది
: టిడిపి అధినేత చంద్రబాబు ద్వజం



**ప్యాపిలి సెప్టెంబరు7 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో కొనసాగుతున్న సైకో పాలన పోవాలి.. సైకిల్ పాలన రావాలని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. అనంతపురం జిల్లాలోని గుత్తిలో పర్యటనను ముగించుకుని బనగాన పల్లెకు వెళ్ళుతూ గురువారం మార్గమద్యలో ప్యాపిలికి చేరుకున్న టిడిపి అధినేత చంద్రబాబుకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి ఆద్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పాతబస్టాండు సమీపంలో ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ తప్పుడు లెక్కలు చూపించే అప్పుల మంత్రి బుగ్గనకు డోన్‌లో ఓటమి తప్పదన్నారు. పిట్టకథల మంత్రి బుగ్గన ప్రజలు నమ్మరని, డోన్‌లో టిడిపి అభ్యర్థి సుబ్బారెడ్డి గెలుపు ఖాయమని ధీమాను వ్యక్తం చేశారు.

2లో

## చట్టసభల్లో.. బీసీల గొంతుక మూగ బోనుందా..!

- జిల్లా మొత్తంలో ఎంపీ,ఎమ్మెల్యేల సీట్లు ఒకే సామాజిక వర్గానికేనా
- జిల్లాకు మొదటి సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీల నుండి బీసీలకు సీట్లు హుళక్కేనా

2లో

**బేతంచెర్ల, సెప్టెంబర్7, ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్రంగా ఉన్న రోజుల్లోనే 1952లో నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంగా ఏర్పడి కర్నూలు ఉమ్మడి జిల్లాలో భాగంగానే ఉండేది.నాటి నుండి కర్నూలు పార్లమెంట్‌లో కొంతమేర బీసీ,ఎస్సీ,మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యత దక్కినా నంద్యాల పార్లమెంట్‌లో మాత్రం ఆ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత లేని విషయం స్పష్టంగా కనిపించేది.అయితే ఉమ్మడి జిల్లా కావడంతో అక్కడక్కడా ఒకట్రెండు కుటుంబాలు బీసీలు ఎమ్మెల్యేలుగా,ఎస్సీలకు రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు రిజర్వేషన్లు ఉండడంతో నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంలో ఆ వర్గాలకు దూరమవుతున్న రాజకీయాధికారం పై అంతగా చర్చ జరిగేదికాదు.ఇలా కొనసాగుతున్న తరుణంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం అప్పటికే తెలుగు వారి ఆరాధ్యదైవంగా చిత్రసీమ పరిశ్రమ ద్వారా పరిచయం కావడంతో ఎస్సీ, ఎస్టీ,



బీసీ,మైనార్టీ వర్గాల్లో రోజు రోజుకు రాజకీయ చైతన్యం పెరుగుతు రావడం జరిగింది.అందుకు ఊతంగా నందమూరి తారక రామారావు ఈ వర్గాల్లోని వారికి రాజకీయాల్లో అవకాశం కల్పించడం జరిగింది.అయినప్పటికి నంద్యాల పార్లమెంట్‌లో మైనార్టీ వర్గానికి చెందిన ఒకరిద్దరికి చట్టసభల్లో చోటు దక్కడం మినహాయిస్తే

**భారతదేశం స్వాతంత్ర్య వజ్రోత్సవాలు జరుపుకుంటున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు రాజ్యాధికారం అందని ద్రాక్షలా మారుతుందని అనడానికి నూతనంగా ఏర్పడిన నంద్యాల జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల ఎంపిక కసరత్తు మొదలుపెట్టి ఇప్పటికే దాదాపుగా ఖరారయ్యే పేర్లుగా వినిపిస్తున్న ఎంపీ,ఎమ్మెల్యేల అభ్యర్థులను చూస్తే జిల్లాగా ఏర్పడిన మొట్టమొదటిసారిగానే జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీల బీసీలకు సీట్ల కేటాయింపు హుళక్కేనన్నా అన్న రీతిలో కనిసిస్తుంది.దీంతో చట్టసభల్లో బీసీల గొంతుక మూగబోనుందా అన్నది చర్చనీయాంశంగా మారింది.**

## ఆళ్లగడ్డలో అర్థరాత్రి ఎన్ఐఏ అధికారులు సోదాలు..



**నంద్యాల,సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో నేషనల్ ఇన్విస్టిగేషన్ ఏజెన్సీ(ఎన్ఐఏ) అధి కారుల సోదాలు కలకలం రేపాయి. జిల్లా పరిధిలోని ఆళ్లగడ్డ పట్టణంలో అర్థరాత్రి సోదాలు నిర్వహించారు. నాలుగు నెలల క్రితం నంద్యాలకు చెందిన యూనస్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇతనికి టెర్రరిస్టు గ్రూపులతో సంబంధాలు ఉన్నాయన్న కారణంతో యూసుఫ్‌ను అధికారులు అదుపులోకి తీసుకొని తరలించారు. అతన్ని పూర్తిగా పరిశీలించి తెలుసుకున్న సమాచారం మేరకు అతని భార్య బంధువులు ఆళ్లగడ్డ పట్టణంలో ఉన్నారని తెలుసుకున్నారు. పట్టణంలోని యూసుఫ్ అఫ్రిన్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. అడుగడుగునా ఇంటిని తనిఖీ చేశారు. ఆళ్లగడ్డ డిఎస్పీ వెంకటరామయ్యను సమాచారం ప్రభాతవార్త అడగ్గా సమాచారం ఏమి లేదని తెలిపారు.

## అతిసార విజృంభించడంతో..
## 50మంది అస్వస్థత..!

: పగిడ్యాల ప్రాథమిక అరోగ్యకేంద్రంలో చికిత్స
: గ్రామాలకు కదిలివచ్చిన జిల్లా అధికారులు
: అతిసార అదుపులోకితేవాలి - ఎంఎల్ఏ
: పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలి - డిపిఓ
: అదుపులోకి వస్తున్న అతిసార - డాక్టర్ మోహన్



**నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం అంజనేయనగర్, బీరవోలు, పగిడ్యాల గ్రామాలలో అతిసార విజృంభించడంతో 50మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పగిడ్యాల ప్రాథమిక అరోగ్యకేంద్రంలో రెండురోజులుగా చికిత్సపొందుతున్నారు. కొందరు నందికొట్కూరు పిహెచ్‌సిలో చికిత్సపొందుతున్నారు.సమాచారం తెలియడంతో గురువారం జిల్లా అధికారలు తరలివచ్చారు. బుధవారం రాత్రి నంద్యాల జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ వెంకటరమణ బీరవోలుగ్రామాన్ని సందర్శించి అతిసార రావడానికి కారణాలపై అరాతీశారు.**






2లో

**పగిడ్యాల, సెప్టంబరు 7,ప్రభాతవార్త** తాము అప్రమత్తం చేసేవరకు సమాచారం ఎందుకు ఇవ్వలేదనీ ఆశా కార్యకర్త, ఎఎన్ఎంపై డిఎంఆండ్‌హెచ్ఓ అసహనం వ్యక్తం చేశారు.అతిసరా అదుపులోకి తేచ్చేందుకు జూపాడుబంగ్లా, బ్రహ్మణకొట్కూరు, పారుమంచాల ప్రాథమిక అరోగ్యకేంద్రాలను నుంచి వైద్యులను, సిబ్బందిని పిలిపించాలనీ ప్రాథమిక అరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మోహన్‌ను అదేశించడంతో తెల్లవారేసరికి ఆయా ప్రాథమిక అరోగ్య కేంద్రాల నుండి వైద్యులు, అరోగ్య సిబ్బంది వచ్చి చికిత్సలు నిర్వహిస్తున్నారు. సిబ్బంది అయా గ్రామాలకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. తాగునీటివల్ల అతిసార వచ్చిందనీ అర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచిండంతో అప్రమత్తమై తాగునీటి కారణంగా అతిసార వచ్చిందాలేకా మరేమైనా కారణాలు ఉన్నాయాఅనీ నీటిని పరీక్షల నిమిత్తం లేరేటరీకి పంపారు. అంతటితో అగకుండా నీటిసరఫారాను...

## ఆదోని రైల్వేస్టేషన్‌కు.. మహర్దశ..!

- మరమ్మతుల కోసం రూ.10 కోట్లతో పనులు ప్రారంభం
- రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం ప్లాట్ ఫాంలలో మూడు లిఫ్టులు ఏర్పాటు




**ఆదోనిలీగల్, సెప్టెంబర్07, ప్రభాతవార్త ;** రెండవ ముంబాయిగా పేరొందిన ఆదోని రైల్వేస్టేషన్‌కు మహర్దశ వచ్చిందని రైల్వే అధికార యంత్రాంగం చర్చించుకుంటున్నాయి. నూతన రైల్వేస్టేషన్ ముఖద్వారం, ప్లాట్ ఫాం, 2, 3ల మరమ్మతులు, స్టేషన్ ముందు ప్రాంగణం, రోడ్ల మరమ్మతుల నిమిత్తం సెంట్రల్ నిధుల నుంచి రూ.10 కోట్లు మంజూరయ్యాయి. సెంట్రల్ నిధుల్లో భాగంగా అమృత్‌భారత్ స్కీం ద్వారా ఈ నిధులు విడుదలైనట్లు అధికార యంత్రాంగం తెలిపింది. స్టేషన్‌లో ప్లాట్ ఫాం 1, 2, 4లలో ప్రయాణికుల సౌకర్యార్థం లిఫ్ట్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. 2, 3 ప్లాట్ ఫాంలను కొంచెం ఎత్తు పెంచడానికి మరమ్మతులు ప్రారంభించారు. ఈ పనులు పూర్తి అయ్యే సరికి దాదాపు ఒకటి నుంచి ఒకటిన్నర సంవత్సరం పడుతున్నాయని, అధికారులు చర్చించుకుంటున్నారు. అరకొర సౌకర్యాలు ఉన్న ఆదోని రైల్వేస్టేషన్‌కు ఇన్నాళ్లకు మహర్దశ రావడంతో ఆదోని పట్టణవాసులు, పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అవినీతి, అక్రమాలకు చోటు లేకుండా నాణ్యమైన పనులతో పనులు ప్రారంభిస్తామని రైల్వే అధికార యంత్రాంగం పేర్కొంది.

## మహిళా సాధికారత తెదేపాతోనే సాధ్యం..!

**- మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు**



**ఆదోని,సెప్టెంబరు 7,ప్రభాతవార్త** మహిళా సాధికారత తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ మీనాక్షినాయుడు అన్నారు. గురువారం మండగిరిలోని 20వ వార్డులో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ మహాశక్తి పేరుతో ప్రకటించిన పథకం ద్వారా మహిళా సాధికారత చేకూర్చడం, తల్లికి వందనం కింద బిడ్డలను చదివించేందుకు ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆడబిడ్డ నిధి ద్వారా 18సం॥లుపైబడి 60సం॥ల వయసున్న ప్రతి మహిళకు నెలకు రూ.1500లు ఆర్థిక సహాయం, ఆడపడుచులకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం,పెరిగిన వంట గ్యాస్ ధరల భారం తగ్గించడానికి ప్రతి ఇంటికి ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు ఇస్తామని తెదేపా అధినేత చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారన్నారు. అలాగే రైతులకు అండగా ఉండేందుకు ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సహాయం, యువ గళం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు,ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం,ఇంటింటికి ఉచితంగా రక్షిత తాగునీటి కొళాయి కల్పించనున్నామని తెలిపారు.వార్డులో తెదేపా నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ ఆచారి,రంగస్వామి నాయుడు, చాంద్‌భాషా,బుద్దారెడ్డి,లక్ష్మీ నారాయణ, రవి,ఈరన్న,రాందాస్,సురేంద్ర,చాకలి మల్లప్ప,వలిభాష,నూర్ అహ్మద్, తిక్కన్న, క్లస్టర్ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## వైద్యుడి నిర్లక్ష్యంతో..
## పసి బాలుడు మృతి

**ఎమ్మిగనూరు,సెప్టెంబర్07 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రవైట్ వైద్యశాల నందు వైద్యుడి నిర్లక్ష్యంతో పసి బాలుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే పెద్దకడబూరు మండల పరిదిలోని కంపాడు గ్రామనికి చెందిన మన్సూర్, మహాబుబిల దంపతులకు నాలుగు సంవత్సరాల నుండి పిల్లలు లేక విలవిలాడినా వారికి ఒక నెల క్రితం బాబు పుట్టిన ఆనదం నెల లోపే దుఖాని ఒక వైద్యుడి నిర్లక్ష్యంతో వారి ఇంటా కనీటిని మిగిలించారిని వారు ఆరోపించారు. బాలుడికి బోడ్డుక్రింద గాయంతో ఉన్న బాలుడికి చికిత్స నిమిత్తం వస్తే బాలుడికి సరైనవైద్యం అందించలేక కడుపులోని పేగులను కోయడంతో కడుపులోని పేగులు బయటికి రావడంతో వైద్యడు ఎమిచేయాలో తేలియక వెంటనే పేగులను లోపలికి వేసి ప్లాస్టర్ వేసి వెంటనే కర్నూలుకు తీసుకోని వేళ్లని తెలిపడంతో వారు తీసుకోని వెళ్లితే అక్కడ వైద్యలు పరిక్షించి బాలుడు మృతి చెంది ఉనాన్నడని తెలియడంతో వైద్యడుని నిలదీయంగా అక్కడ చేసిన వైద్యడు వల్ల మృతి చెందియున్నాడని తెలిపారు. ఎమి చేయలేని వారు తల్లి సోంత గ్రామం అయిన దేవనకోండ మండలలోని కోత్తపేట గ్రామంలో బాలుడిని ఖననం చేశారు. పట్టణంలో ఎంతో మందికి తెలిసిన విషయని ఒ వైద్యుడి నిర్లక్ష్యం బాలుడి మృతిని ఎవరికి తెలియనట్లు గుట్టు చప్పడు కాకుండా వారి అండదండలతో సమస్యను సద్దుమనిగించి ఎవరికి తెలియనట్లు ఉండడము ఒక పెద్ద విశేషం అని పట్టణ ప్రజలు చర్చికుంటున్నారు.



## పట్టణంలో విచ్చలవిడిగా..
## దొంగతనాలు..

**- గస్తీ పోలీసులు కరువయ్యారు**

**పత్తికొండ,సెప్టెంబరు 7,ప్రభాతవార్త** పత్తికొండ పట్టణంలో విచ్చలవిడిగా దొంగతనాలు జరుగుతుండడంతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పోలీస్‌స్టేషన్‌కు కూత వేటుదూరంలో ఉన్న మెయిన్ బజార్‌లోనే దొంగతనాలు జరుగుతున్నా పోలీసులు నిమ్మకునీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారు. అసలు అర్థరాత్రి 1గంట నుండి 3.30గంటల సమయంలో గస్తీ ఉండాల్సిన పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వహించకపోవడంతో దొంగతనాలు జరుగుతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. మెయిన్ బజార్‌లోనే దొంగతనాలు జరిగితే ఇక సందుల్లో ఇంకెన్ని దొంగతనాలు జరవచ్చో ఇట్టే అర్థమవుతుందన్నారు. పట్టణ ప్రజలు తమ ఇళ్ల ముందు మోటరు సైకిళ్ళ,బోరు పంపులు తదితర వస్తుసామాగ్రి ఉంచుకుంటున్నారని అయితే పట్టణంలో నడిరోడ్డులోనే దొంగతనాలు జరగడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. దొంగలు పగటిపూటనే నిఘా ఉంచి రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. సబ్ డివిజన్ హెడ్‌క్వార్టర్‌లోనే ఇలా దొంగతనాలు జరిగితే టౌన్‌కు దూరంగా ఉన్న వారి పరిస్థితి ఎలా అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి రాత్రి పూట గస్తీ పోలీసులు విధులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అప్పుల మంత్రికి ఓటమి తప్పదు

**(తరువాయి)** కుమార్తెను చూడటానికి పేద ముఖ్యమంత్రిగా చెప్పుకునే వైఎస్.జగన్ కుమార్తెను చూడటానికి ప్రత్యేక విమానంలో వెళ్లడానికి ఖర్చుచేసిన కోట్లాదిరూపాయల ఎక్కడి నుండి వచ్చాయని నిలదీశారు. టిడిపి మేనిపేస్టోలో ప్రకటించిన హామీలకు టిడిపి గ్యారంటి ఇవ్వడంతో ప్రజలకు భరోసా కల్పిస్తుందని స్పష్టం చేశారు. ఇంటిలో ఒక మహిళకు మాత్రమే వైకాపా ప్రభుత్వం చేయూత పథకాన్ని అందిస్తున్నారని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి పథకం కింద ఇంటిలో ఉన్న మహిళలందరికి సంవత్సరానికి 15వేల రూపాయలను అందిస్తామని ప్రకటించారు. రానున్న ఎన్నికలలో వైకాపాను ప్రజలు భూస్థాపితం చేస్తారన్నారు. డోన్, ప్యాపిలిలో టిడిపి ఆదరణ అధికంగా ఉందని, డోన్ నుండి టిడిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

**చంద్రబాబుకు ఘనస్వాగతం:** బనగానపల్లెకు వెళ్ళుతూ ప్యాపిలికి చేరుకున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు టిడిపి ఇన్‌చార్జీ ధర్మారం సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావుయాదవ్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. అంతకు మునుపు టిడిపి నాయకులు, కార్యకర్తలు సభాస్థలి వరకు పాదయాత్రను నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్య దర్శి వలసల రామ క్రిష్ణ, టిడిపి నాయకులు ధర్మారం గౌతంరెడ్డి, గడ్డం అంకిరెడ్డి, మురళి క్రిష్ణగౌడు, గోల్ల రామ్మోహన్, రామసుబ్బ య్య, చిన్న సుంకయ్య, నాగేంద్ర, ఎస్‌కె. వలి, ఖాజా పీరా, పుల్లయ్య, మల్లికార్జున, గండికోట రామాంజనేయులు, మౌలాలిరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కంట కన్నీరు..!

**(తరువాయి)** టమోట పంటను సాగు చేసి చేతికి వచ్చిన టమోటను మార్కెట్‌కు తరలించడానికి అయిన ఖర్చులు రాకపోవడంతో మనస్థాపం చెందిన అన్నదాతలు టమోటలను రోడ్డుపై పారవేసి నిరాశతో వెనుదిరిగి వెళ్ళిపోయారు. ప్రపంచానికి అన్నదాతగా నిలిచిన రైతుల పరిస్థితి ముందు నుయ్యి వెనక నుయ్యి సంకటస్థితిలోకి టమోట ధరలు నెట్టేశాయి. టమోట నిల్వ ప్యాక్టరీని ఏర్పాటు చేస్తే కనీస ధరలు లేని సమయంలో నిల్వ చేసుకుని గిట్టుబాటు ధరలకు అమ్ముకునే అవకాశాలు కల్పించాలని రైతులు కోరారు. ఏది ఏమైనప్పటికి వ్యవసాయ సాగు రైతులను కష్టాల కొలిమిలోకి టమోట ధరలు నెడుతున్నాయని చెప్పవచ్చు. ధరలు లేక నష్టపోయిన టమోట రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలని ప్రజలు కోరారు.

## అతిసార విజృంభించడంతో.. 50మంది అస్వస్థత..!

**(తరువాయి)** పూర్తిగా నిలిపివేసి ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేపట్టాలనీ డిఎంఅండ్ హెచ్ఎం సూచనమేరకు నీటిసరఫరా నిలిపివేసి ప్రత్యామ్నయ ఏర్పాట్లు సర్పంచ్ శేషన్న, పిఎస్ ఉపేంద్రారెడ్డిచేపట్టారు. గ్రామపంచాయతీ సిబ్బంది వీదులను శుభ్రంచేయించడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా అరోగ్యసిబ్బంది వీదులో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. నీటిని కాచి సల్లార్చి తాగాలనీ సూచిస్తున్నారు. అనోరోగ్యాల బారిన పడిన వారికి వారి ఇంటివద్దనే మందులు అందజేస్తూన్నారు. సమాచారం తెలియడంతో ఎంఎల్ఏ ఆర్థర్ ప్రాథమిక అరోగ్యకేంద్రాన్ని సందర్శించి అతిసార సోకిన బాధితులతో మాట్లాడారు. అదేవిధంగా వైద్యాధికారి డాక్టర్ మోహన్‌తో మాట్లాడి వైద్యులు సిబ్బంది అవసరమైతే జిల్లా వైద్యాధికారితో మాట్లాడుతాను అతిసరా అదుపులోకి తెచ్చేందుకు తగిన చర్యలుతీసుకోవాలనీ ఎంఎల్ఏ సూచించారు. జిల్లా అడిషినల్ డిఎంఅండ్ హెచ్ఎం కాంతారావు నాయక్ ప్రాథమిక అరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. 24గంటలు అందుబాటులోవుంది వైద్యసేవలు అందించాలనీ డాక్టర్ మోహన్‌కు సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి అంజనేయనగర్,బీరవోలు గ్రామాలను సదర్శించారు.అంజనేయనగర్‌లో నీటిని సరఫరాచేసే విద్యుత్‌మోటర్ వద్ద, ట్యాంక్‌లవద్ద పైపులైన్ లీకేజీవల్ల నీటికారణంగా అతిసరావచ్చిందనీ గ్రామస్తులు చెపుతున్నారనీ పైప్‌లైన్ లీకేజీలేకుండా ట్యాంక్‌లవద్ద పరిశుభ్రంగా వుండేవిధంగా చూసుకోవడంతోపాటు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ ఎంపిడిఓ బివి.రమణకు సూచించారు. నీటిసరఫరాలో సమస్య ఎక్కడ ఉత్పన్నం అవుతుందో తెలియడంలేదనీ నిశితంగా పరిశీలిస్తున్నామనీఎంపిడిఓ బివి.రమణ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి మోహన్ అతిసారా అదుపులోకి వస్తుందనీ తెలిపారు. ఎంఎల్ఏ వెంట రాష్ట్రహౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డిగారి రమాదేవి, ఎంపిడిఓ బివి.రమణ, ఈఓఆర్‌డి నాగేంద్రయ్య, సర్పంచ్ పెరుమాల శేషన్న,పంచాయతీ కార్యదర్శిఉపేంద్రారెడ్డి, నాయకులు రాజు, ఉదయ కిరణ్‌రెడ్డి, భూషిగౌడు, కౌన్సిలర్ ధర్మారెడ్డి,

## నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

**ఆదోని రూరల్,సెప్టెంబరు 7,ప్రభాతవార్త :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను మోసం చేస్తున్నాయని డిఎస్ఎఫ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సురేష్ అన్నారు. గురువారం డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశాలలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో 10లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఒక్క రైల్వేలోనే 6లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పారని,ఆర్టీలో లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉన్నా వాటిని భర్తీ చేయకుండ కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. సిఎం జగన్ అధికారంలోకి రాకముందే 2లక్షల40వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి ఆ హామీని మరిచారన్నారు. తక్షణమే ఖాళీగా ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డిఎస్ఎఫ్ నాయకులు విక్రమ్,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పరిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**:- గోపిక,కృష్ణుడి వేషాధారణల్లో ఆకట్టుకున్న చిన్నారులు**

**ఆస్పరి,సెప్టెంబరు 7,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని నారాయణ ప్రైమ్ స్కూల్‌లో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థిని,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు,గోపిక,రాధల వేషాధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. రాధాకృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. వెన్నకుండలతో బాలబాలికల హడావుడి ముచ్చటగొలిపింది. పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటపాటలు అందరిని అలరించాయి. పాఠశాలకు చెందిన 20మంది విద్యార్థులు పలు వేషాధారణల్లో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉట్లుకొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. అలాగే ఆస్పరిలోని భీమలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి జన్మదినం సందర్భంగా శ్రీ కృష్ణుడికి ఉదయం 10గంటలకు గంగపూజ 11.40కు గోపూజ,12గంటలకు శ్రీకృష్ణునికి అభిషేకాలు చేసి భక్తాదులందరు భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు. సాయంత్రం 4.30గంటలకు యువకులు ఉట్ల ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. 5.30గంటలకు కృష్ణుడి చిత్రపటాన్ని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,పాఠశాల హెచ్ఎం నరేష్ ఆచారి,ఉపాధ్యాయ బృందం దీప్తి,సతీష్ కుమార్,జోష్ణ,అంజి,ఈశ్వర్,గాయత్రి,రేష్మ,అంజినమ్మ, పద్మావతి,శ్రీదేవి,గంగమ్మ,విష్ణు,సంజన్న,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వసుధ ఫౌండేషన్ సేవలు మరువలేనివి - బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్7,ప్రభాతవార్త:** వసుధ ఫౌండేషన్ సేవలు మరువలేనివని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు.బనగానపల్లె మండలంలోని యనకండ్ల గ్రామానికి చెందిన చాంద్‌బాషాకు ముగ్గురు ఆడబిడ్డలు అంగవైకల్యంతో బాధపడుతూ మంచానపడ్డారు.మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి యనకండ్ల గ్రామానికి వెళ్లినప్పుడు వారి పరిస్థితిని చూసి చలించిపోయి గత కొన్ని సంవత్సరాల నుండి తమ సొంత నిధులతో ఒక్కొక్కరికి నెలకు రూ.500లు చొప్పున ముగ్గరికి కలిపి రూ.1500లను ప్రతినెల పంపిణీ చేస్తున్నారు.అదే విధంగా వారి దీనావస్థను స్థానికంగా వసుధ ఫౌండేషన్ తరుపున సేవలు అందిస్తున్న టీడీపీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు,ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య దృష్టికి బీసీ రాజారెడ్డి తీసుకువెళ్లారు.ఈ మేరకు వెంటనే స్పందించిన ఆయన అంగవైకల్యంతో బాధపడుతున్న చిన్నారుల పరిస్థితిని వసుధ ఫౌండేషన్ దృష్టికి తీసుకువెళ్లారు.దీంతో వెంటనే స్పందించిన వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు ముగ్గురు చిన్నారులకు జీవితాంతం పెన్షన్ మంజూరు చేశారు.ఒక్కొక్కరికి నెలకు రూ.1000లు చొప్పున రూ.3వేలు ప్రతినెల వారికి జీవితాంతం అందజేయనున్నట్లు తెలిపారు.అలాగే కొత్తగా మంజూరైన పెన్షన్ డబ్బులు రూ.3వేలను మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి చేతుల మీదుగా చిన్నారుల తండ్రి చాంద్‌బాషాకు గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి చెందిన మంతెన వెంకట రామరాజు వసుధ ఫౌండేషన్ ఏర్పాటుచేసి గత 15 సంవత్సరాల నుంచి ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నరన్నారు.పేద ప్రజలకు,విద్యార్థులకు,నిరు పేదలకు వారు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.కరోనా సమయంలో కుల,మతాలకు అతీతంగా వేలాది కుటుంబాలకు సహాయం అందించి మానవత ధృక్పథాన్ని చాటుకున్నరన్నారు.ఈ కార్యక్రమంలో బొబ్బల రామమద్దిలేటి,లాయర్ నాగేంద్రారెడ్డి,బొట్టు మహేశ్వరరెడ్డి,టిప్‌టాప్ కలాం, యనకండ్ల ఖాదర్,ఆర్.సి.నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహిళలతో ముఖాముఖి మహాశక్తి కార్యక్రమంలో పాల్గొననున్న నారా చంద్రబాబు

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్7,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్‌హాల్ నందు శుక్రవారం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మహిళలతో ముఖాముఖి,మహాశక్తి కార్యక్రమం నిర్వహించనున్నట్లు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి గురువారం తెలిపారు.చంద్రబాబు నాయుడు గుత్తిలో నిర్వహించిన కార్యక్రమం ముగించుకుని గురువారం రాత్రి 9 గంటలకు బనగానపల్లె పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి స్వగృహం నందు ఏర్పాటుచేసిన ప్రాంతంలో బస చేశారు.కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జీఎంఆర్ ఫంక్షన్‌హాల్ నందు మహిళలతో ముఖాముఖి,మహాశక్తి కార్యక్రమం నిర్వహించనున్నారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా బీసీ జనార్ధన్‌రెడ్డి కోరారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో నలుగురు సీఐలు,పది మంది ఎస్ఐలు బందోబస్తు చర్యలు చేపట్టారు.

## అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ రథోత్సవం

**ఆలూరు,సెప్టెంబరు 7,ప్రభాతవార్త :** ఆలూరు మండల పరిధిలోని మొలగవల్లి,పెద్దహోతూరు తదితర గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అశేష భక్తజనం మద్య అంగరంగ వైభవంగా జరిగాయి. మొలగవల్లి గ్రామంలో యాదవ సంఘం నాయకులు,భక్తులు శ్రీకృష్ణ రథోత్సవాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. చిన్నారులు డ్రమ్స్,మంగళ వాయిద్యాలతో స్వామి వారికి రథోత్సవాన్ని ఊరేగింపుగా గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. జై మాధవ..జైజై యాదవ అంటూ శ్రీకృష్ణుడుని కొనియాడుతూ ఆటపాటలతో మురిపించారు. అర్చకులు భక్తులకు ప్రసాదాలు అందచేశారు. కృష్ణాష్టమి రథోత్సవం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు రంగస్వామి యాదవ్,అంజినేయ,అశోక్ యాదవ్,పటేల్ యాదవ్,మాణిక్య, బంగారు నరసప్ప,నరసింహులు,మురళీ, శ్రీరాములు,లింగన్న,మారెన్న తదితరులున్నారు.

## కర్ణాటక మద్యం కలిగి ఉన్న మహిళ అరెస్ట్

**ఆదోనిటౌన్, సెప్టెంబర్07, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని అమరావతి నగర్ వద్ద బోయ కాసమ్మ వద్ద 22 కర్నాటక మద్యం ప్యాకెట్లను గుర్తించి, ఆమెను అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ విలేకరులకు తెలిపారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యం కలిగి ఉన్నా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐలు మధుసూదన్‌రెడ్డి, శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**పెద్దకడబూరు,సెప్టెంబర్ 7,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పెద్దకడబూరులో స్థానిక రెయిన్‌బో పాఠశాల నందు కరస్పాండెంట్ గోవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు.చిన్నారులు గోపిక,కృష్ణ వేషధారణలో ఆకట్టుకున్నారు.వేడుకల సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక పోటీల్లో విద్యార్థులు అలరించారు.విద్యార్థుల నృత్యాలు తిలకించడానికి పిల్లల తల్లిదండ్రులు హాజరయ్యారు.ఉపాధ్యాయులు పిల్లలకు స్వీట్లు పంచారు.

## రోడ్డుకు మరమత్తులు

**హొళగుంద,సెప్టెంబరు 7,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ,కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో స్థానిక ఈర్లకట్ట నుండి బస్టాండ్ మరియు మురళీ రైస్‌మిల్ నుంచి పెట్రోల్ బంకు వరకు గుంతలమయంగా ఉన్న రోడ్డును జెసిబి,ట్రాక్టర్ సహాయంతో మరమత్తులు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సర్పంచ్,పంచాయతీ కార్యదర్శిల దృష్టికి రావడంతో రహదారి మరమత్తులు చేపట్టినట్లు తెలిపారు. అలాగే ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. వర్షాకాలం కావడంతో దోమల బారిన పడకుండ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి,వార్డుమెంబర్ హమీద్,సుభాన్,రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ బోర్డుమెంబర్‌ను సన్మానించిన నాయకులు

**కౌతాళం, సెప్టెంబర్07, ప్రభాతవార్త ;** టీటీడీ బోర్డు మెంబర్‌గా వై.సీతారామిరెడ్డి ఎన్నికైన సందర్భంగా గురువారం వైఎస్సార్సీపీ నాయకుడు గురునాథ్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. సీతారామిరెడ్డిని, యువ నాయకుడు ప్రదీప్‌రెడ్డికి పూలమాలలు వేసి, దుశ్శాలువాలతో సన్మానించారు. టీటీడీ బోర్డు మెంబర్‌గా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పదవులు మరెన్నో పొందాలని వారు ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో వైసీపీ నాయకులు బాపురం, వీరలదిన్నె గ్రామ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## 9న ఉచిత వైద్యశిబిరం

**ఆదోనిలీగల్, సెప్టెంబర్07, ప్రభాతవార్త ;** కాపు తెలగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన ఆదోని పట్టణంలోని మంగళ ఆంజనేయస్వామి దేవాలయంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు కరణం రంగస్వామి, సెక్రటరీ చందం మల్లికార్జున, సభ్యులు తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ ఉచిత వైద్యశిబిరంలో బీపీ, షుగర్, రక్త పరీక్షలు, ఈసీజీ, సెకండ్ ఈసీవో, ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కంటి పరీక్షల్లో ఏదైనా సమస్య ఉండి పారేషన్ చేయవలసి వస్తే నంద్యాలకు తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ వైద్యశిబిరం నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9963901595, 7013474059 నంబర్‌లను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వైసిపి ప్రభుత్వంలో బిసిలపై దాడులు

**ఆదోని రూరల్,సెప్టెంబరు 7,ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వంలో బిసిలపై దాడులు అధికమయ్యాయని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బిసిల కొరకు ప్రత్యేక చట్టం తీసుకొస్తుందని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. గురువారం మండలంలోని మండగిరి గ్రామ పంచాయతీలో బాబా గార్డెన్,మల్లికార్జున స్కూల్ ప్రాంతాలలో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారం నిర్వహించారు. తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే బిసిల కొరకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామన్నారు. వైసిపి ప్రభుత్వంలో బిసిలకు రక్షణ లేకుండ పోయిందన్నారు. తెదేపా తరుపున ఇప్పటికే 54బిసి సాధికారక కమిటీలు ఇప్పటివరకు ప్రకటించామని రాబోవు రోజుల్లో కూడా బిసిలకు మరియు చేతివృత్తిదారులకు ఆదరణ పథకం గాని పనిముట్లతో కాని బిసి కులాలకు తగిన గుర్తింపు ఇచ్చేది ఒక్క తెలుగుదేశం పార్టీనేనన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తెదేపాను ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు గుడిసె శ్రీరాములు,మాజీ ఎంపిపి మురళీ,రాష్ట్ర బిసి సెల్ మాజీ కార్యదర్శి వడ్డేమాన్ గోపాల్,జిల్లా తెలుగు యువత నాయకులు గుడిసె రామకృష్ణ,సాదిక్ వలి,గిరి,బైచిగేరి ఓంకారప్ప,ఢణాపురం నాగిరెడ్డి,పెద్దతుంబళం నర్సప్ప,చిరంజీవి,భరత్‌కుమార్, మండగిరి బాబురావు,ఇందిరానగర్ వీరేష్,నాయకులు పాల్గొన్నారు.

## కొత్త పింఛన్లు పంపిణీ

**తుగ్గలి,సెప్టెంబరు 7,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముక్కెళ్ల,శభాష్‌పురం గ్రామాల్లో అర్హులైన వారందరికి కొత్తగా మంజూరైన పింఛన్లను అందచేయడం జరిగిందని మండల కన్వీనర్ శభాష్‌పురం హనుమంతు,ముక్కెళ్ల సచివాలయ కన్వీనర్ బండపల్లి వెంకటేష్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు గిడ్డయ్య,గోవర్ధన్‌రెడ్డి,నౌనేపాటిల ఆధ్వర్యంలో నూతన పింఛన్లను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ వృద్దులకు 1వ తేదీన తెల్లవారుజామున వాలంటరీ వ్యవస్థ ద్వారా పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గతంలో పింఛన్ల కొరకు ఆఫీసుల వద్ద వృద్దులు,వితంతువులు పడిగాపులు గాచినా పెన్షన్ అందేది కాదన్నారు. సిఎం జగన్ వాలంటరీల ద్వారా ఇంటి వద్దకే పింఛన్ ఇస్తూ వృద్దులకు ఒక పెద్దకొడుకు అయ్యాడని అన్నారు.ఆయా గ్రామాల వైసిపి కార్యకర్తలు ముక్కెళ్ల వెంకటేష్,సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో నేషనల్ న్యూట్రిషన్ వీక్

**గడివేముల, సెప్టెంబర్07, ప్రభాతవార్త ;** గడివేముల గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో నేషనల్ న్యూట్రిషన్ వీక్ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం ఎం.రామేశ్వరరావు అధ్యక్షత వహించారు. విద్యార్థులు వేసిన ప్రాజెక్ట్ వర్క్స్ చూసి సెమినార్స్ విని సంతోషించారు. విద్యార్థులు ప్రస్తుత సమాజంలో పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గురించి హెచ్ఎం రామేశ్వరరావు మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో ముఖయం, ఏం తింటున్నామో దాని పోషక విలువ ఏమిటన్నది చాలామంది తెలుసుకోవడం లేదు. ప్రజలు పౌష్టికాహారం, అనుకూలమైన ఆహారపు అలవాట్ల యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి సమయానుకూలత అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒక్కొక్క పండగను గురించి వివరించారు. ఇందులో ముఖ్యంగా సపోటా పండ్లు, కమలా పండ్లు, క్యారెట్, ఆపిల్, దానిమ్మ రసం, ఆవాలు, వాము, అల్లం, కీరదోస, మునగాకు, ద్రాక్ష, బీట్‌రూట్ కరివేపాకు, నేరెడు, గుమ్మడికాయ, జామ అనే అంశాలు తీసుకొని విద్యార్థులు ఎంతో చక్కగా వాటి ప్రాముఖ్యతను తెలిపి అందరికీ అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఏడీఎం బి.ఎన్.రాఘవేంద్రరావు, ఎం. నాగకృష్ణకాంత్, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని పౌష్టికాహార కార్యక్రమం ఈ వారమంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

## బిఎల్ఓలతో సమావేశమైన తహాశీల్దార్

**మహానంది, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** మహానంది మండల తహాశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలతో తహాశీల్దార్ జనార్ధన్‌శెట్టి సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈసమావేశంలో తహాశీల్దార్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఓటర్ల జాబితాకు సంబంధించిన మార్పులు,చేర్పులు మరియు తొలగింపులు అనేక అంశాలపై బిఎల్ఓలతో సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. కొన్ని కుటుంబాలు విడిపోయినా ఒకే పేరుతో నమోదు కావడంతో వాటిపై సాంకేతిక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇంచార్జీ ఎంపీడిఓ శివనాగజ్యోతి, డిటి శ్రీనివాసులు, అయా పంచాయితీ సెక్రెటరీలు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

**మహానంది, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** మహానంది మండలం గాజులపల్లె గ్రామ సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద బైక్ - లారీ ఢీకొన్న సంఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. నంద్యాల-గిద్దలూరు జాతీయ రహదారిలో ట్రాన్స్‌పోర్టు లారీ, ద్విచక్రవాహనం రెండు ఢీకొన్నాయి. ఈప్రమాదంలో గాజులపల్లె గ్రామానికి చెందిన నాగయ్య అచారి తీవ్రంగా గాయపడ్డారు. బ్రహ్మయ్య కార్పొంటర్ పని నిమిత్తం గుండంపాడుకు వెళ్లి వస్తుండగా ట్రాన్స్‌పోర్టు లారీ వాహనం ఢీకొనడం జరిగింది. స్థానికులు 108కు సమాచారం అందించి గాయపడ్డ వ్యక్తిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మహానంది పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చట్టసభల్లో.. బీసీల గొంతుక మూగ బోనుందా..!

**(తరువాయి)** బీసీలకు ఎక్కడ ప్రాధాన్యత దక్కనట్లు తెలుస్తుంది.2009 ఎన్నికలకు ముందు జరిగిన అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనతో నంద్యాల పార్లమెంట్‌లో డోన్ అసెంబ్లీ నియోజకవర్గం చేరింది.దీంతో డోన్ అసెంబ్లీ నియోజకవర్గంతో ఎన్నో ఏళ్లుగా రాజకీయ బంధం కలిగిన బీసీ వర్గానికి చెందిన కేఇ కుటుంబీకులు 2009,2014,2019 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేయడం,నందికొట్కూ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడ్ మినహాయిస్తే మిగిలిన అభ్యర్థులందరూ ప్రధాన రాజకీయ పార్టీల నుండి ఒకే సామాజిక వర్గానికి చెందినవారే బరిలో నిలచడం జరిగింది.ఇదిలా ఉండగా 2022 ఏప్రిల్ 4న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని జిల్లా పునర్విభజనలో భాగంగా నంద్యాల పార్లమెంట్‌ను 7 అసెంబ్లీ నియోజకవర్గాలతో జిల్లాగా మార్చింది.ఇందులో నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వుడ్‌కాగా,శ్రీశైలం,ఆళ్లగడ్డ,నంద్యాల,పాణ్యం,బనగానపల్లె,డోన్ నియోజకవర్గాల్లో ఎలాంటి సామాజిక రిజర్వేషన్లు లేవు.నందికొట్కూరు,డోన్ మినహాయిస్తే మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో ప్రధాన రాజకీయ పార్టీలు దశాబ్దాలుగా ఒకే సామాజిక వర్గానికి టిక్కెట్లు కేటాయిస్తుండడంతో ఆ సామాజిక వర్గమే బలమైన రాజకీయ అభ్యర్థులుగా ఎదుగుతూ ఇతర సామాజిక వర్గాలకు చోటు ఇవ్వకుండా ముందుకు సాగుతూ రావడం జరిగింది.డోన్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి 2014,2019 ఎన్నికల్లో బీసీ వర్గానికి చెందిన కేఇ కుటుంబీకుడు పోటీచేసి ఓటమిపాలవ్వడం జరిగింది.అయితే 2014లో రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి రావడంతో రాజకీయంగా రాణించడం జరిగింది.2019లో ఓడిపోవడంతోపాటు పార్టీ కూడా అధికారం కోల్పోవడంతో బీసీ వర్గానికి చెందిన కేఇ కుటుంబీకులు ఆ నియోజకవర్గానికి చెందిన రాజకీయాలకు దూరంగా ఉండడంతో స్తబ్ధత ఏర్పడింది.దీంతో నాయకులు,కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.ఈ తరుణంలో ఆ పార్టీ అనుహ్యంగా నంద్యాల పార్లమెంట్‌లో రాజకీయంలో బలంగా కొనసాగుతున్నా సామాజికవర్గానికి చెందిన వ్యక్తికి డోన్ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించడం జరిగింది.బాధ్యతలు చేపట్టిన వ్యక్తి చకచకా పావులు కదుపుతూ ఏకంగా పార్టీ అధినేతతోనే డోన్ నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించుకునే విధంగా ముందుకుసాగి అందుకు అనుగుణంగానే బహిరంగంగానే అధినేత చేత అభ్యర్థిగా ప్రకటించుకోవడం జరిగింది.దీంతో జిల్లాలో ఉన్నా అన్ని నియోజకవర్గాల్లోను ఎస్సీ రిజర్వేషన్ మినహాయిస్తే ఒకే సామాజిక వర్గం వారే ప్రధాన రాజకీయ పార్టీల నుండి బరిలో దిగే అవకాశం నూటికి నూరు శాతంగా ఉందని పలువురు భావిస్తున్నారు.అలాగే ఎంపీ స్థానానికి సైతం రెండు ప్రధాన రాజకీయ పార్టీలు అదే సామాజికి వర్గానికి అభ్యర్థిత్వాన్ని కట్టబెట్టడం ఖాయమని తెలుస్తుంది.దీంతో నంద్యాల జిల్లా ఏర్పడిన తరువాత మొదటిసారి జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల ద్వారా చట్టసభల్లో బీసీల గొంతుక మూగబోయినట్లేనని పలువురు చర్చించుకుంటున్నారు.ఏది ఏమైనా నంద్యాల జిల్లాలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల రాజకీయ ఎదుగుదల ఎలా ముందుకు సాగుతుందో వేచి చూడాల్సిందే.

## పత్తి పంటను పరిశీలిస్తున్న -ఏడీఏ ఖాద్రి

**గోనెగండ్ల సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నమర్రివీడు,పెద్దమర్రివీడు,కులుమాల గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలను ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రి,గోనెగండ్ల వ్యవసాయశాఖ అధికారి హేమలత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మహమ్మద్ ఖాద్రి,ఏవో హేమలత మాట్లాడుతూ ఆయా గ్రామలలో సాగు చేసి పత్తి పంటలను పరిశీలించారు. రైతులందరు కూడా ఈనెల 15వ తేదిలోపు పంట నమోదు చేసుకోవాలని కోరారు.అలాగే బోర్లు,బావిల కింద సాగుచేసిన పత్తి పంట పూత దశలో ఉంది.గులాబీ రంగు పురుగు ఆశించే విధంగా ఉందని అన్నారు.కావున రైతులు ఎకరాకు 8-12 లింగకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.అలాగే మొదటి విడతగా అస్‌పేట్ 1.5 గ్రాము లేదా బెంజర్ 0.3 ఒక లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు.అక్కడక్కడ మోగ్నిషియమ్ దాతువు లోపం కూడా గమనించడం అయినది.దాని నివారణకు మోగ్నిషియమ్ సల్పేట్ 10గ్రాములు ఒక లీటర్ నీటిలో కలుపుకొని 10 రోజులకొకసారి రెండు సార్లు పిచికారి చేసుకోవాలన్నారు.అలాగే అన్ని రైతు భరోసా కేంద్రంలో ఎరువులు అందుబాటులో ఉన్నాయిని తెలిపారు.కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల వేడుకోలు దీక్షను జయప్రదం చేద్దాం

**గోనెగండ్ల సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని కస్తూరిబా బాలిక పాంశాల నందు మండల జాయింట్ యాక్షన్ కమిటీ (సమగ్ర శిక్ష) ఉద్యోగులు పుల్లన్న,రవికుమార్,గోవిందరాజులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10 వతేది కర్నూలు లో జరిగే వేడుకోలు దీక్ష నిర్వహిస్తున్నందున సమగ్ర శిక్షలో పనిచేసే అన్ని రకాల ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని,న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కొరడమైనది. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని,ఎమ్‌టిఎస్ అమలు,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరేషన్,ఇపిఎఫ్, డీఏ,ఇఎస్ఐ సౌకర్యాలు మరియు రిటర్మెంట్ అయిన ఉద్యోగుల గ్రాటివిటి 10 లక్షల వరకు పెంపుదల మంజూరు చేయాలని వారు ప్రధాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు కవిత,స్రవంతి,మంజుల,ఉషారాణి,హసినా,రమాదేవి,ప్రమీల,మైమున్న,విజయరాయిరెడ్డి,ఉమా సుభాషిని,నాగరత్నమ్మ, మోహర్ ఉన్నిసా తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**బేతంచెర్ల,సెప్టెంబర్7,ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాలతోపాటు పట్టణంలోని బృందావన ఆలయంలోను శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం భక్తిశ్రద్దల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు.ఆయా ఆలయాల్లో స్వామివారికి తెల్లవారుజాము నుంచే అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడి వేషాధారణతో భక్తులను అలరించడం జరిగింది.ఆయా ఆలయాల్లో పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులను అందించడం జరిగింది.అలాగే ఉట్టికొట్టే కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జగనన్నతోనే సంక్షేమం సాధ్యం

**బేతంచెర్ల,సెప్టెంబర్7,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,వైఎస్సార్‌సీపీ నాయకుడు బాబుల్‌రెడ్డి,ముర్తుజావలి,గూని నాగరాజులు అన్నారు.మండల పరిధిలోని ఎంబాయి గ్రామంలో సర్పంచ్ యుగంధర్‌రెడ్డితో కలిసి వారు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల వల్ల ఆయా కుటుంబాలకు జరిగిన ఆర్థిక లబ్ది గురించి వివరించడం జరిగింది.మరింత మెరుగైన సంక్షేమం కావాలంటే ఇతరులు చెప్పే కల్లబొల్లి మాటలను వినకుండా జగనన్నకే పట్టం కట్టాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తిరుమలేశ్వరరెడ్డి,గోరుమానుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు,మురళీకృష్ణ,గ్రామ నాయకులు కృష్ణారెడ్డి,గోపాల్‌రెడ్డి,మౌలాలిలు ఉన్నారు.

## చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు

**బేతంచెర్ల,సెప్టెంబర్7,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం పేరుతో జిల్లాకు వస్తుండడంతో బేతంచెర్ల టీడీపీ శ్రేణులు స్వాగతం పలికేందుకు గురువారం గుత్తికి తరలివెళ్లాయి.టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన పార్టీ నాయకులు,కార్యకర్తలు వాహనాల్లో తరలివెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు తిరుమలేష్ చౌదరి,రవీంద్రనాయక్,కౌన్సిలర్లు రామగోపాల్,రామాంజనేయులు,టైలర్ రాముడు,ఆవుల రామకృష్ణ,అధిక సంఖ్యలో పార్టీనాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## రైతుభరోసా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంటుంది - ఏవో

**అవుకు,సెప్టెంబర్7,ప్రభాతవార్త:** అవుకు మండల వ్యవసాయాధికారి వి.అబ్దుల్‌హక్ గురువారం మండలంలోని సంగపట్నం,చనుగొండ్ల,సుంకేసుల గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రాలను సందర్శించి ఈక్రాఫ్ బుకింగ్ ప్రక్రియను పరిశీలించడం జరిగింది.ఈ క్రాఫ్ బుకింగ్‌ను వేగవంతం చేయాలని వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకులను ఆదేశించారు.ఖరీఫ్ సీజనల్ నార్మల్ ఏరియా 16,948 ఎకరాలు కాగా ప్రస్తుతం 6,461 ఎకరాలల్లో వివిధ పంటలను రైతులు సాగు చేస్తున్నారని ఈక్రాఫ్ బుకింగ్‌ను 5,025 ఎకరాలు నమోదు కావడం జరిగిందని ఖరీఫ్ సీజన్‌లో పంటవేసిన ప్రతి రైతు తమ దగ్గర్లోని రైతుభరోసా కేంద్రంను సందర్శించి ఈక్రాఫ్,ఈకేవైసీపీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఆయన రైతులకు సూచించారు.అలాగే అన్ని రైతుభరోసా కేంద్రాలల్లో యూరియా అందుబాటులో ఉంటుందని అసరమున్న రైతులందరూ ఆర్‌బీకేల ద్వారా కొనుగోలు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో భాగ్యవతి,కల్యాణి,పఠాన్ నాయక్,రైతులు పాల్గొన్నారు.

## జ్ఞానం...అజ్ఞానులకు వారధిగా దేవుడు..

**నంద్యాల హాస్పటల్,సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** నంద్యాల మండలంలోని పెద్ద కొట్టాల గ్రామంలో గురువారం శ్రీకృష్ణుడిని ప్రతిమను కొలువుతీర్చి పూజలు చేసి ఊరేగింపుగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. త్రైత్వ సిద్దాంత ప్రబోధ సేవా సమితి అధ్వర్యంలో రవిశేఖర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, నాయుడు, రామకృష్ణల అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమిలోని అష్టమి తిరియొక్క జన్మరహస్యాన్ని మోక్షం నుండి అనగా పూర్ణత్వం నుండి పుట్టినట్టుగా వస్తున్నాయన్నారు. భగవద్గీత జ్ఞానంకు వ్యతిరేకంగా జీవించినవాడు అజ్ఞానిగా ఉండి అమావాస్య చీకటి అయిపోతారని అంటే జన్మతలోకి వెళ్తారని తెలిపారు. ఈసందర్భంగా ప్రబోధన సేవా సమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు. రవిశేఖర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, నాయుడు, రామకృష్ణ, జయచంద్ర, అనిల్‌సాయి, భరత్, హరి, వైసీపీ నాయకులు శీలం శివనాగిరెడ్డి, మురళీకృష్ణయాదవ్, నాలిసుధాకర్ యాదవ్, మధుసూధన్‌యాదవ్, పరుశురాం, విజయ్,మణికుమార్, రాజేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 2023-24 విద్యాసంవత్సరం నేషనల్ మీన్స్‌కం

**కర్నూలు విద్య,సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** 2023-24 విద్యాసంవత్సరంలో జరగనున్న నేషనల్ మీన్స్ కం-మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్) కొరకు జిల్లాలోని 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి అన్‌లైన్‌లో ధరఖాస్తులు అహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2023 డిసెంబరు 3న రెవిన్యూ డివిజన్ కేంద్రాలలో ఈ పరీక్ష నిర్వహించబడునని, ఈపరీక్ష రాయడానికి జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, మరియు వసతి సౌకర్యం లేని అదర్శ పాఠశాలలు ఈసంవత్సరం 8వ తరతగి చదువుతూ కుటుంబ ఆదాయం రూ.3,50,000లకు లోపు ఆదాయం ఉన్న విద్యార్థులు అర్హులన్నారు. పరీక్ష రుసుం జనరల్, బిసి విద్యార్థులకు రూ.100లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.50లు అన్‌లైన్ ధరఖాస్తులు 10-08-2023 నుండి అన్‌లైన్‌లో ఉంటాయని ధరఖాస్తులకు చివరి తేది 15-09-2023 అని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు 15-09-2023లోగా అన్‌లైన్‌లో ధరఖాస్తులు పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.

## ఆరోగ్యశ్రీ పేరుతో దోపిడి అరికట్టాలి ఎంఆర్‌పియస్ డిమాండ్

**ఎమ్మిగనూరు క్రైం,సెప్టెంబర్07 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో ఆరోగ్యశ్రీ కార్డు పేరుతో రోగుల నుండి అక్షల రూపాయలు అతనంగా వసూలు చేస్తున్న సాయిరాం హస్పటల్ యాజమన్యాంపై చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పియస్ నాయకులు డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా జైబీమ్ ఎమ్మిర్పీఎస్ జిల్లా అధ్యక్షలు ముత్తు సుమాల మాదిగ , జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్నలు గురువారం మాట్లాడుతూ సాయిరాం వైద్యశాల నందు ఆరోగ్యశ్రీ పేరుతో అదనంగా వసూలు డబ్బులు వసూలు చేస్తున్నారని ఇలాంటి వైద్యశాల నందు ఉన్న ఆరోగ్యశ్రీ సేవలును తొలగించాలని నిరసన తెలియజేశారు.అదేవిధంగా సాయిరాం వైద్యశాల సేవలు నిలిపి యాజమాన్యంపై జిల్లా అధికారులు విచారణ చేప్పటి వారిపై ప్రత్యేకమైన చర్యలు తీసుకోవలని లేని యెడల రోజువారి పరిదిలో నిరసనలు తెలుపుతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జైబీమ్ ఎంఆర్‌పియస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

